AUM SRI SAI RAM
SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President
: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.05/2024/SP/TS** **Date: 27-04-2024**

# అతిరుద్ర మహాయజ్ఞం మరియు అంతర్జాతీయ వేదసమ్మేళనం

**(2025 ఫిబ్రవరి 10 నుండి 25 తేదీల మధ్యకాలంలో)**

**ఆత్మీయ జిల్లా/ కార్య నిర్వాహక అధ్యక్షులకు,**

**ప్రేమపూర్వక సాయిరాం.**

భగవాన్ బాబావారి శతజయంతి వేడుకలలో భాగంగా ప్రశాంతినిలయంలో నిర్వహింపబడు "అతిరుద్ర మహాయజ్ఞం" మరియు "అంతర్జాతీయ వేదసమ్మేళనం" గురించి అఖిలభారత అధ్యక్షులవారి ద్వారా అందిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినాయి.

**అఖిలభారత అధ్యక్షులవారి ద్వారా అందిన వివరములు :**

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో, స్వామివారి దివ్య సన్నిధిలో ఫిబ్రవరి, 2025 లో (ఫిబ్రవరి 10 నుండి 25 మధ్యకాలంలో) పరమ పవిత్రమైన "అతిరుద్ర మహాయజ్ఞం" నిర్వహించుటకు నిర్ణయించనైనది. ఈ కార్యక్రమానికి సమాంతరంగా "అంతర్జాతీయ వేదసమ్మేళనం" కూడా నిర్వహింపబడుతుంది. పూర్తి వివరాలు త్వరలో అందజేయబడతాయి.

శ్రీ చంద్రశేఖరన్, ఉత్తర తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు, ఈ రెండు కార్యక్రమాలకు సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. చెన్నైకి చెందిన శ్రీ జే.శ్రీనివాసన్ గారు ప్రధాన ఋత్విక్కుగా వ్యవహరిస్తారు.

భారతదేశములోని అన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం ఇస్తూ, సరియైన అర్హత/పరిజ్ఞానము గలవారు అతిరుద్రమహాయజ్ఞంలో ఋత్విక్కులుగా (కేవలం పురుషులు మాత్రమే) పాల్గొను అవకాశం ఇచ్చుటకు ఈ క్రింది మార్గదర్శక సూత్రములు పొందుపరచబడ్డాయి.

1) కేవలం పురుషులు మాత్రమే ఋత్విక్కులుగా అనుమతించబడతారు.
2) ఋత్విక్కులుగా పాల్గొనే వారు శ్రీ సత్యసాయి సేవా సంస్థల సభ్యులై ఉండి, సాయి కనెక్ట్ ఐ.డి. తప్పనిసరి కలిగివుండాలి.

3) అతిరుద్ర మహాయజ్ఞం నిర్వహింపబడు 11 రోజులు హోమకుండం వద్ద నేలపై కాళ్లను మడచి సుఖాసనంలో కూర్చొనగలిగిన వారై ఉండాలి.

4) యజ్ఞం ప్రారంభానికి రెండు రోజుల ముందు ప్రశాంతి నిలయానికి చేరుకోవాలి.

5) శ్రీ రుద్ర నమక చమకములతో పాటు మహన్యాసం కంఠతా వచ్చి ఉండాలి.

6) ఓంకారం, సుప్రభాతం, సంధ్యావందనం నిత్యసాధన చేస్తూ ఉండాలి.

7) యజ్ఞ సమయంలో బ్రహ్మచర్యం పాటించాలి.

8) మాంసాహారం, ధూమపానం, మద్యపానం వదిలినవారై ఉండాలి. సాత్విక ఆహారం తీసుకోవాలి.

9) శ్రీ సత్యసాయి దివ్య ప్రభువులు అందించిన నవసూత్ర ప్రవర్తన నియమావళి పాటించాలి.

ఇట్టి అర్హత కలవారు క్రింది ఫామ్ నింపి తమ పేర్లను ఋత్విక్కులుగా నమోదు చేసుకోవచ్చు.

https://forms.gle/YJxRxp1tYNve7nZ8A

కేవలం ఫామ్ నింపి పంపినంత మాత్రాన ఋత్విక్కులుగా ఎన్నుకోబడినట్టు కాదు. ప్రధాన ఋత్విక్ గారు మరియు వారి బృందము అందరితో మాట్లాడి అవసరమైనవారిని ఎంపిక చేస్తారు.

జోన్/ రాష్ట్రాల వారీగా అవసరాన్ని బట్టి మహన్యాసం నేర్పిస్తారు.

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు ఈ మహాయజ్ఞం పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

సదా సాయి సేవలో,
నిమేష్ పాండ్య,
అఖిల భారత అధ్యక్షులు,
శ్రీ సత్యసాయి సేవా సంస్థలు.

గమనిక: రాష్ట్ర ఆధ్యాత్మిక విభాగపు సమన్వయకర్తలు, వేదం యాక్టివిటీ ఇంచార్జ్ మరియు జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులు - అతిరుద్ర మహాయజ్ఞములో ఋత్విక్కులుగా పేరు నమోదు చేయుటకు అర్హత/పరిజ్ఞానము గలవారికి ఈ ఫామ్ ను ప్రత్యేకముగా పంపగలరు.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు